Digital, tmedia.net.in

# టీ-మీడియా

మెయిన్ ఎడిషన్

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 8
సంచిక : 303
పేజీలు : 3
శనివారం 6.06.2026

GSTIN: 36FDKPS1308P1ZX | Analytics ID: UA-194163459
Domain ID : DC7812B9B3101414BB98847D724E48B3A-IN

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ



టీ-మీడియా పత్రిక న్యూస్ వెబ్‌సైట్ కోసం స్కాన్ చేయండి.. స్పాట్ న్యూస్ స్పీడ్‌గా తెలుసుకోండి

శనగపాటి మురళీకృష్ణ, ఇండిపెండెంట్ జర్నలిస్ట్
టీ-మీడియా (డిజిటల్) కుటుంబం


GSTIN:36FDKPS1308P1ZX

టీ-మీడియా
సామాజికం ... ప్రజల పక్షం...
epaper,www.tmedia.net.in YouTube facebook


# డీకే సర్కార్‌కు తొలి షాక్

- అసంతృప్తితో మంత్రి రాజీనామా

**టి మీడియా, జూన్ 5, బెంగళూరు :**
కర్ణాటకలో కొత్తగా ఏర్పడిన డీకే శివకుమార్ ప్రభుత్వానికి అధికారంలోకి వచ్చిన కొద్ది రోజులకే తొలి రాజకీయ కుదుపు ఎదురైంది. మంత్రివర్గ విస్తరణ అనంతరం శాఖల కేటాయింపుపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ సీనియర్ కాంగ్రెస్ నేత, ఎనిమిది సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన రామలింగారెడ్డి మంత్రి పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. బెంగళూరు అభివృద్ధి శాఖ ఇస్తామని హామీ ఇచ్చి, చివరికి తనకు అవగాహన లేని నీటిపారుదల శాఖను కేటాయించారని ఆరోపిస్తూ ఆయన రాజీనామా నిర్ణయం తీసుకున్నారు.జూన్ 3న డీకే శివకుమార్ కర్ణాటక ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన సంగతి తెలిసిందే. అనంతరం 13 మంది సభ్యులతో కూడిన మంత్రివర్గాన్ని ఏర్పాటు చేశారు. అందులో రామలింగారెడ్డికి ప్రధాన, మధ్య తరహా నీటిపారుదల శాఖ బాధ్యతలు అప్పగించారు. అయితే ఆ కేటాయింపుపై ఆయన తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. శుక్రవారం బెంగళూరులో నిర్వహించిన మీడియా సమావేశంలో రామలింగారెడ్డి తన రాజీనామా నిర్ణయాన్ని ప్రకటించారు.



### అదే నాకు బాధ కలిగించింది: రామలింగారెడ్డి

నేను నా మనస్సాక్షికి విరుద్ధంగా పనిచేయలేను. అందుకే మంత్రి పదవికి రాజీనామా చేస్తున్నా" అని స్పష్టం చేశారు. తన రాజకీయ జీవితంలో ఎప్పుడూ మంత్రి పదవి కోసం గానీ, ప్రత్యేక శాఖ కోసం గానీ లాబీయింగ్ చేయలేదని చెప్పారు. "బెంగళూరు అభివృద్ధి శాఖను ఇస్తామని రెండుసార్లు హామీ ఇచ్చారు. కానీ చివరి నిమిషంలో ఆ శాఖను మరొకరికి కేటాయించారు. అదే నాకు బాధ కలిగించింది. అందుకే రాజీనామా చేయాలని నిర్ణయించుకున్నా" అని తెలిపారు. తాను ముఖ్యమంత్రిని ఏ శాఖ కోరలేదని, ఆయనే స్వయంగా ఆ శాఖను ప్రతిపాదించారని చెప్పారు.

## ఉమ్మడి మహబూబ్‌నగర్

# సస్యశ్యామలం

- 26 లక్షల ఎకరాలకు నీరు
- ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి



**టీ మీడియా, జూన్ 5, మహబూబ్‌నగర్ :**ఉమ్మడి మహబూబ్‌నగర్‌లో చేపట్టిన సాగు, తాగునీటి ప్రాజెక్టులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయడానికి పక్కా ప్రణాళికతో ముందుకు వెళతామని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఉమ్మడి జిల్లాలో 26 లక్షల ఎకరాలకు నీరందించి జిల్లాను సస్యశ్యామలం చేయడానికి చిత్తశుద్ధితో పనిచేస్తామని స్పష్టం చేశారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలోని గత రెండు రోజులుగా ప్రధాన నీటి పారుదల ప్రాజెక్టుల్లో కొనసాగుతున్న పనులను ముఖ్యమంత్రి మంత్రులతో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ పరిశీలించారు. అనంతరం ఆయన కొత్తూరు కరివెన రిజర్వాయర్ వద్ద మంత్రులు ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు, జూపల్లి కృష్ణారావు గారు, వాకిటి శ్రీహరి గారితో కలిసి ముఖ్యమంత్రి గారు మీడియా సమావేశంలో మాట్లాడారు. ఉమ్మడి జిల్లాకు 90 టీఎంసీల నీటిని అందించగలిగితే అత్యంత కీలకమైన పాలమూరు -- రంగారెడ్డి ఎత్తిపోతల పథకం గత ప్రభుత్వ హయాంలో పూర్తి నిర్లక్ష్యానికి గురైందని అన్నారు. జిల్లాకు చెందిన పాలమూరుతో పాటు కల్వకుర్తి, భీమా, నెట్టెంపాడు, జూరాల, కోయిల్ సాగర్ ప్రాజెక్టులను పూర్తి చేస్తే 26 లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందించే అవకాశం ఉండేదని వివరించారు. ప్రాజెక్టుల నిర్మాణానికి ప్రధానమైన భూసేకరణ చేయకుండా గత ప్రభుత్వ హయాంలో నిధులను పంపులు, లిఫ్ట్‌లకే ఖర్చు చేశారు. గత ప్రభుత్వ హయాంలో సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించి గత ప్రభుత్వ హయాంలో రూ. 84,503 కోట్ల అప్పు చేస్తే ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గడిచిన 30 నెలల్లో అసలు, వడ్డీ కలిపి రూ. 52,121 కోట్లు చెల్లించా" చెప్పారు. అప్పులు, వడ్డీ పోగా కొత్తగా ప్రాజెక్టుల కోసం రూ. 22 వేల కోట్లు ఖర్చు చేయగా అందులో రూ. 8 వేల కోట్లు ఉమ్మడి పాలమూరు జిల్లా ప్రాజెక్టుల కోసం ఖర్చు పెట్టామని, ఈ లెక్కన జిల్లాలోని ప్రాజెక్టులకు ఎక్కువ ఖర్చు చేసినట్టా తక్కువ ఖర్చు చేసినట్టా అని ప్రశ్నించారు. రాబోయే రెండేండ్లలో గరిష్టస్థాయిలో ప్రాజెక్టుల పనులన్నీ పూర్తి

మిగతా 3లో..

## జనాభా మార్పులను

# సహించబోం

- కేంద్ర హోంమంత్రి అమిత్ షా

**టి మీడియా, జూన్ 5, ఢిల్లీ బ్యూరో :**



బంగాల్, త్రిపుర, బిహార్‌లలో అక్రమ వలసల కారణంగా జరుగుతున్న జనాభా మార్పులను కేంద్ర ప్రభుత్వం ఎట్టిపరిస్థితుల్లో సహించబోదని కేంద్ర హోం మంత్రి అమిత్ షా స్పష్టం చేశారు. దేశ సరిహద్దుల రక్షణలో ఉన్న లోపాలను అధిగమించడానికి, భద్రతను కట్టుదిట్టం చేయడానికి కేంద్ర ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటోందని చెప్పారు. శుక్రవారం త్రిపురలోని లంకాముర సరిహద్దు అవుట్‌పోస్ట్‌లో బీఎస్ఎఫ్ సిబ్బందిని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా 'స్మార్ట్ బోర్డర్' ప్రాజెక్టుపై కీలక వ్యాఖ్యలు చేశారు.

### 'స్మార్ట్ బోర్డర్ ప్రాజెక్ట్? చివరి దశలో ఉంది'

సరిహద్దుల భద్రతను ఆధునీకరించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "స్మార్ట్ బోర్డర్" ప్రాజెక్ట్ ప్రస్తుతం చివరి దశకు చేరుకుందని అమిత్ షా ప్రకటించారు. ఈ సరికొత్త విధానాన్ని దేశవ్యాప్తంగా మొదటగా ఏడు నుంచి ఎనిమిది ప్రాంతాల్లో పైలట్ ప్రాజెక్ట్‌గా ప్రయోగాత్మకంగా అమలు చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. కొత్త భద్రతా వ్యవస్థలో అత్యాధునిక సాంకేతికత, స్థానిక పరిపాలన, సరిహద్దు కాపలాదారులు ఉంటారని పేర్కొన్నారు. అయితే, సరిహద్దు ప్రాంతాలను సందర్శించి, చర్చలు జరపాలని కేంద్ర హోం కార్యదర్శిని, బీఎస్ఎఫ్ డైరెక్టర్ జనరల్‌ను కోరారు. సరిహద్దు ప్రాంతాల్లో చొరబాట్లను అడ్డుకోవడమే కాకుండా, ప్రతి ఒక్క చొరబాటుదారుడిని గుర్తించి దేశం నుంచి బయటకు పంపాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు షా గతంలోనే పేర్కొన్నారు.

### వికసిత్ భారత్ కోసం వాటిని నిర్మూలించాల్సిందే!

మరోవైపు, బీఎస్?ఎఫ్? సిబ్బందిని ఉద్దేశించి కేంద్ర హోం మంత్రి అమిత్ షా మాట్లాడారు. పాకిస్థాన్, బంగ్లాదేశ్ సరిహద్దుల్లోని ప్రాంతాలను రక్షించే బాధ్యత బీఎస్?ఎఫ్?పై ఉందని షా పేర్కొన్నారు. ప్రతి సరిహద్దు దానికంటూ ఓ ప్రత్యేకమైన సవాళ్లను కలిగి ఉంటుందని చెప్పారు. కొన్ని ప్రాంతాల్లో మాదకద్రవ్యాల అక్రమ రవాణా ఉంటే, మరికొన్నింటిలో మానవ అక్రమ రవాణా సమస్యలు ఉంటాయని చెప్పారు. కొన్ని ప్రాంతాలు ఆయుధాల అక్రమ రవాణాను, మరికొన్నింటిలో మాదకద్రవ్యాలు, నకిలీ కరెన్సీ రవాణా కోసం డ్రోన్‌లను ఉపయోగిస్తున్నారని తెలిపారు. అయితే, 2047 నాటికి దేశాన్ని 'వికసిత్ భారత్'గా? మార్చాలంటే వాటిని నిర్మూలించాల్సిన అవసరం ఎంతో ఉందని చెప్పారు. ఈ విషయంలో బీఎస్?ఎఫ్? తమవంతు కృషి చేస్తోందని పేర్కొన్నారు.

### 'దేశ శ్రేయస్సు కోసం గురూజీ ఎంతో కృషి చేశారు'

ఇదిలా ఉండగా, రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్?ఎస్?ఎస్?) రెండో సరసంఘచాలక్ అయిన గురూజీ వర్ధంతి సందర్భంగా ఆయన సేవలను అమిత్? షా గుర్తుచేసుకున్నారు. "మీలో చాలా తక్కువ మంది మాత్రమే గురూజీ పేరు విని ఉంటారు. అయితే, గొప్ప పనులు సాధించినప్పటికీ, కీర్తి లేదా గుర్తింపును కోరుకోని వ్యక్తులు కొందరు ఉంటారు. పూజ్యనీయ గురూజీ అటువంటి వ్యక్తుల్లో ఒకరు. తన జీవితమంతా అపారమైన సహనం, అచంచలమైన అంకితభావం, భారతమాత పట్ల భక్తితో మెలిగారు. దేశవ్యాప్తంగా లక్షలాది మంది అంకితభావం కలిగిన కార్యకర్తలను తయారు చేయడానికి ఆయన ఎంతో కృషి చేశారు. దేశ శ్రేయస్సు, భద్రత, విద్య, ఆరోగ్యం పట్ల నిబద్ధత కలిగి ఉండి, దేశ సంస్కృతి, చరిత్ర, భాషల పట్ల గర్వపడే వ్యక్తులను ఆయన తీర్చిదిద్దారు. అలాగే ఆర్?ఎస్?ఎస్?ను తీర్చిదిద్దడంలో, దానికి సంస్థాగత రూపాన్ని ఇవ్వడంలో ఆయన కీలక పాత్ర పోషించారు" అని షా పేర్కొన్నారు.ఇక, పర్యావరణ దినోత్సవ సందర్భంగా బీఎస్?ఎఫ్? సిబ్బందితో కలిసి మొక్కలు నాటి కాసేపు వారితో ముచ్చటించారు. చెట్లను నాటే కార్యక్రమంలో భద్రతా దళాలు చూపిన చొరవను షా ప్రశంసించారు. అయితే, ఇది మన సహజ అలవాటుగా మారాలని, అది మన మనుగడకు ఎంతో తోడ్పడుతుందని పేర్కొన్నారు.

# 17 రాష్ట్రాలకు హై అలర్ట్

- భీకరమైన ఈదురుగాలులు, పిడుగుపాట్ల హెచ్చరిక
- వడగండ్ల వాన కురిసే ప్రమాదం





**టి మీడియా, జూన్ 5, ఢిల్లీ బ్యూరో:**
ఎండల తీవ్రతతో అల్లాడిపోతున్న కోట్లాది మంది భారతీయులకు భారత వాతావరణ శాఖ సంచలన వార్త చెప్పింది. ఎండల నుంచి ఊరటతో పాటే ఒక పెను ప్రమాదం కూడా పొంచి ఉందా? అవును, మీరు విన్నది నిజమే! దేశవ్యాప్తంగా నరకప్రాయమైన ఎండలు, వడగాల్పులతో సతమతమవుతున్న జనాలకు ఉపశమనం కలిగిస్తూ నైరుతి రుతుపవనాలు ఎట్టకేలకు భారత భూభాగాన్ని తాకాయి. కేరళ తీరాన్ని రుతుపవనాలు ముంచెత్తుతున్నాయి. అయితే, ఇది కేవలం సాధారణ వర్షం కాదు. రాబోయే 24 నుండి 48 గంటల్లో దేశంలోని ఏకంగా 17 రాష్ట్రాలలో ప్రకృతి తన విశ్వరూపాన్ని చూపించబోతోంది. వాతావరణ శాఖ ఒకేసారి 17 రాష్ట్రాలకు భారీ వర్షాలు, ఈదురుగాలులు, పిడుగుపాట్ల హెచ్చరికలను జారీ చేసింది. కొన్ని ప్రాంతాలలో భీకరమైన ఈదురుగాలులు వీయబోతున్నాయని, ఆకాశం నుండి వడగండ్ల వాన కురిసే ప్రమాదం ఉందని శాస్త్రవేత్తలు ప్రకటించారు. అసలు ఈ రుతుపవనాల గమనం ఎలా ఉంది కేరళలో ఎలాంటి పరిస్థితులు ఉన్నాయి ఆ 17 రాష్ట్రాల జాబితాలో మీ రాష్ట్రం ఉందా? మీ జిల్లాలో ఈ రాత్రికి వర్షం పడబోతోందా లేదా? తెలుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, తెలంగాణలకు ఎలాంటి ముప్పు పొంచి ఉంది? దిల్లీ, యూపీ, రాజస్థాన్ లలో రాబోయే గంటల్లో ఎలాంటి వాతావరణ మార్పులు జరగబోతున్నాయి? ముందుగా మనం రుతుపవనాల రాక గురించి మాట్లాడుకుంటే, భారతదేశ ఆర్థిక వ్యవస్థకు, వ్యవసాయానికి వెన్నెముక లాంటి నైరుతి రుతుపవనాలు ఎట్టకేలకు కేరళ తీరాన్ని తాకాయి. సాధారణంగా జూన్ మొదటి వారంలో వచ్చే రుతుపవనాలు, ఈసారి కచ్చితమైన సమయానికి కేరళలో అడుగుపెట్టాయి. కేరళలోని అత్యధిక ప్రాంతాలలో గత 24 గంటలుగా ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయి. భారత వాతావరణ శాఖ తెలిపిన వివరాల ప్రకారం.. కేరళలోని తిరువనంతపురం, కొల్లాం, పతనంతిట్ట, అలప్పుజ, కొట్టాయం, ఇడుక్కి, ఎర్నాకుళం, మరియు త్రిసూర్ జిల్లాలలో వాతావరణం అత్యంత భీకరంగా మారింది. ఈ జిల్లాలకు వాతావరణ శాఖ 'ఆరెంజ్ అలర్ట్' జారీ చేసింది.

## రూ.2 లక్షల వరకు వ్యవసాయ రుణాలు మాఫీ..

2లో..

- 56 లక్షల మంది రైతులకు లబ్ధి

## ఎఐ ఇకపై ఊహాజనిత సాంకేతికత కాదు

- సీజేఐ జస్టిస్ సూర్యకాంత్

2లో..

## తెలంగాణ అసెంబ్లీ, కౌన్సిల్‌ను సందర్శించిన హిరోషిమా ప్రతినిధుల బృందం

2లో..

# కర్రెగుట్టల్లో... ప్రగతి 'పథాలు

## చివరి దశకు చేరుకుంటున్న రహదారి నిర్మాణాలు




**టి మీడియా, జూన్ 5, హైదరాబాద్ బ్యూరో :**
కర్రెగుట్టల పేరు వినగానే మావోయిస్టులకు కంచుకోట, దట్టమైన అటవీ ప్రాంతంగానే మదిలో మెదులుతుంది! తెలంగాణ, ఛత్తీస్‌గఢ్ ఇరు రాష్ట్రాల్లో ఈ దండకారణ్యం విస్తరించి ఉంది. సెలయేళ్లు, వాగులు, గుహలు, కొండలకు నిలయమైన ఈ ప్రదేశం ఎన్నో ఏళ్లుగా మావోయిస్టులకు పెట్టనికోటగా వర్ధిల్లింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆపరేషన్ కగార్ చేపట్టడం ద్వారా దాదాపు ఇక్కడున్న మావోయిస్టులందరూ జన జీవనంలో కలిసిపోయారు. ప్రస్తుతం కర్రెగుట్టలో శాంతియుత వాతావరణం నెలకొంది. క్రమంగా ఈ ప్రాంతం ప్రగతి బాట పట్టి ఎకో టూరిజం దిశగా వడిగా అడుగులు వేస్తోంది. అడవులకు నెలవైన ములుగు జిల్లాలో అటవీ సోయగం పర్యాటకులను మరింత ఆకర్షిస్తోంది.

### ఇరు రాష్ట్రాల సమన్వయంతో

మావోయిస్టుల ప్రాబల్యంతో ఒకప్పుడు కర్రెగుట్టలో అడుగు పెట్టడానికి సంక్లిష్టంగా ఉండేది. కానీ నేడు ఈ కీకారణ్యం సైతం అభివృద్ధి పథం వైపు అడుగులేస్తుంది. ప్రభుత్వ కార్యాచరణలో భాగంగా వాజేడు మండలంలోని మురుమూరు నుంచి పాముసూరు, డోలి, జెల్లా ప్రాంతాలను కలుపుకుంటూ రూ.30 కోట్ల వ్యయంతో దాదాపు 28 కిలోమీటర్ల మేర రోడ్డు పూర్తి చేశారు. ఛత్తీస్?గఢ్? రాష్ట్ర పరిధిలో ఉన్న ఊసూరు ఠానాలోని పూజారికాంకేర్?ను అనుసంధానిస్తూ తడపల ఫార్వర్డ్? ఆపరేటింగ్ బేస్?(ఎఫ్?ఓబీ)ల దాకా సుమారు 10 కిలోమీటర్ల మేర రహదారిని నిర్మించేలా ఆ రాష్ట్రం సన్నాహాలు చేసింది.

### సాయుధ బలగాల నిఘా కింద

రహదారుల నిర్మాణం కోసం గుట్టలను తొలచడం అతి కష్టంతో కూడుకున్న పని. వాటిని అవసరం మేరకు తొలుచుకుంటూ రోడ్లుగా మలుస్తున్నారు. మరో 800 మీటర్ల రహదారి నిర్మాణం పూర్తయితే ఇరు రాష్ట్రాల మధ్య రవాణాకు మార్గం సుగమం అవుతుంది. దండకారణ్యంలో కార్మికుల రక్షణ కోసం పామునూరు, మురుమూరు, తడప ప్రాంతాల్లో అధికారులు ఎఫ్?ఓబీలను సిద్ధం చేశారు. ఆ సాయుధ బలగాల సమక్షంలోనే ప్రగతి పథాలను ముందుకు సాగిస్తున్నారు.



### ఎకో టూరిజం కోసం ప్రణాళికలు

కర్రెగుట్టల్లో కనుచూపు మేర పచ్చదనం, చుట్టూతా కొండలు, గలగలమని పారే సెలయేర్లు, పక్షుల సవ్వడులు, అటవీ జంతువుల సంచారంతో ఈ సోయగాలు పర్యాటకులను కట్టిపడేస్తాయి! వాజేడు మండలంలోనే తెలంగాణ నయాగారా పిలిచే బొగత జలపాతం ఉంటుంది. సుమారు 700 అడుగుల ఎత్తు నుంచి దూకే ముత్యంధార జలపాతం కూడా ఈ మండలంలోనే ఉంది. ప్రకృతి రమణీయతకు మారుపేరైన ఈ ప్రాంతాన్ని పర్యావరణ పర్యాటకం (ఎకో టూరిజం)గా రూపొందించాలని అటవీశాఖ భావిస్తోంది. ఈ కార్యాచరణలో భాగంగా కర్రెగుట్టల్లోని జలాశయమైన గుండ్లవాగు పైభాగాన వాచ్? టవర్? నిర్మించేందుకు ఏర్పాట్లు చేస్తోంది. పర్యాటకులు బస చేసేందుకు అవసరం మేరకు మరి కొన్ని చోట్ల గుడారాలు(టెంట్) ఏర్పాట్ల కోసం కూడా ప్రణాళికలు రూపొందించారు.

### అటవీ జంతువులకు ఆలవాలం

కర్రెగుట్టల ప్రాంతం భౌగోళికంగా ములుగు జిల్లాలోని వెంకటాపురం, వాజేడు మండలాలు, ఛత్తీస్?గఢ్? రాష్ట్రం బీజాపూర్? జిల్లాలోని పూజారికాంకేర్? పరిధిలో ఉన్న సుమారు 700 ఎకరాల వైశాల్యంతో ఈ అటవీ విస్తరించి ఉంది. ఛత్తీస్?గఢ్?, మహారాష్ట్రలోని నేషనల్? పార్క్?లు? కూడా కొంత మేరకు ఈ ప్రాంతలో విలీనమై ఉంటాయి. ఈ అభయారణ్యం వన్య ప్రాణులకు ఆశ్రయం కల్పిస్తుడటంతో వాటి సంచారం ఎక్కువగా ఉంటుంది. ఇటీవల కర్రెగుట్టల్లో చిరుత సంచరిస్తున్నట్లు వెలుగులోకి రాగా, రెండేళ్ల కిందట పెద్దపులి సైతం ఈ అభయారణ్యంలో అడుగుపెట్టిందని అటవీ శాఖ వివరించింది. ప్రస్తుతం వందల సంఖ్యలో అడవి జంతువులు ఆశ్రయముంటున్నాయని అధికారులు చెబుతున్నారు.

# హైదరాబాద్ మొదటి దశ జనగణనలో 1.3 కోట్ల మంది



- **తాళం వేసిన 5.42 శాతం ఇళ్లకు రీ సర్వే**

**టి మీడియా, జూన్ 5, హైదరాబాద్ బ్యూరో**

: తెలంగాణ ప్రభుత్వం 2010 నాటి జనాభా లెక్కలు, ఓటర్ల సంఖ్యను ఆధారంగా చేసుకుని ఓఆర్?ఆర్? పరిధిలో 1.34 కోట్ల మంది ఉంటారని అంచనా వేసింది. కానీ ఇపుడు ఆ అంచనాలు దాటిపోయి గణాంకాలు నమోదవుతున్నాయి. 90 శాతం ఇళ్లలోనే 1.3 కోట్ల మంది ప్రజలు నివసిస్తున్నట్లు ప్రాథమికంగా తెలుస్తోంది. ఆ లెక్క ఆధారంగా వంద శాతం సర్వే పూర్తయితే జనాభా కోటిన్నర వరకు ఉండే అవకాశం ఉంది. 90 శాతం ఇళ్లలో 5 శాతం వరకు తాళం వేసినవి ఉన్నాయి. జూన్ 9న సర్వే గడువు పూర్తవుతుంది. ఈ సమయంలో తాళం వేసి ఉన్న ఇళ్లను మరోసారి సర్వే చేయాలని ప్రధాన జనగణన అధికారి ఆర్వీ కర్ణన్? తెలిపారు.

**కోటిన్నర జనాభా ఉండవచ్చని అంచనా**

మొదటిదశ జనగణన మే 11న మొదలైంది. అప్పటి నుంచి ఇప్పటి వరకు 45 లక్షల ఇళ్ల వరకు జనగణన నమోదు చేశారు. ఔటర్ రింగ్? రోడ్డు వరకు ఉన్న 300 డివిజన్లను యూనిట్?గా తీసుకుని హైదరాబాద్? నగరంలో జనాభాను లెక్కిస్తున్నారు. మొత్తం 20 వేల హౌస్? లిస్టింగ్ బ్లాక్?లుగా విభజించి ఇంటింటికి సర్వే చేస్తున్నారు. ఎన్యుమరేటర్స్ ఇప్పటివరకు 41 లక్షల ఇళ్లను సందర్శించారు. అయితే ఆయా హౌస్ లిస్టింగ్? బ్లాక్?లో మరో 10 శాతం ఇళ్లను సర్వే చేయాల్సి ఉంది. ఒక అంచనాగా 45 లక్షల ఇళ్లు ఉండవచ్చని, వాటిలో కోటిన్నర జనాభా ఉండవచ్చని అధికారులు భావిస్తున్నారు. ఒక కుటుంబం వివరాలను రెండుసార్లు నమోదు చేయడం, సంబంధించిన విషయాలను తప్పులుగా రాయడం వంటివి సరిచేస్తే జనాభా సంఖ్య మారుతుంది. ఫిబ్రవరి 2027లో జరగబోయే రెండోదశ జనగణనలో పూర్తి జనాభా లెక్క తెలుస్తుందని అధికారులు చెబుతున్నారు.

**ప్రతి కుటుంబ వివరాలు నమోదు చేయాల్సిందే**

ఐదు శాతానికి పైగా జనాభా ఉదయాన్నే ఉద్యోగాలకు వెళ్లి, రాత్రికి ఇంటికి చేరుకుంటారు. మూతపడ్డ ఇళ్లు జూన్? 3వ వరకు 5.42 శాతం ఉన్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. దీనికోసం బ్లాకుల వారీగా వారి ఇళ్లను ఉదయాన్నే సందర్శించాలి. అవసరమైతే సాయంత్రం వరకు కూడా సర్వే చేయాలి. ప్రతి కుటుంబం వివరాలు నమోదు కావాల్సిందేనని ఉన్నతాధికారులు ఎన్యుమరేటర్స్?కు చెప్పారు. జనాభాలో గ్రేటర్ నగరంలో 3 కార్పొరేషన్ల జనాభాలో జీహెచ్?ఎంసీ ముందు వరుసలో ఉంది. ఇప్పటికే ఇక్కడ 55 లక్షల జనాభాని లెక్క తెలిసింది. ఆ తర్వాత స్థానంలో సైబరాబాద్, మల్కాజ్?గిరి కార్పొరేషన్లు ఉన్నాయి. కానీ కంటోన్మెంట్?లో మాత్రం జనగణన నత్తనడకన సాగుతోంది.

**సహకరించని ఇంటి యజమానులు**

కొందరు ఇంటి యజమానులు ఎన్యుమరేటర్స్?కు సహకరించడం లేదు. వారు అడిగే అన్ని ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వకపోగా, ఎందుకంటూ వారినే ప్రశ్నిస్తున్నారు. దీంతో వివరాలు నమోదు చేసుకునే క్రమంలో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. సెల్ఫ్? ఎన్యుమరేట్ చేసుకున్న వారు ఐడీ నంబర్ చెప్పేసరికి నిమిషాల వ్యవధిలోనే ప్రక్రియ పూర్తవుతోంది. ఇంటింటా తిరిగే ఎన్యుమరేషన్? సిబ్బందికి సహకరించాలని సెన్సెస్ ఉన్నతాధికారులు కోరుతున్నారు.

**ఎన్యూమరేటర్లకు విచిత్ర అనుభవాలు**

రాష్ట్రంలో మిగతా చోట్ల కూడా జనగణన జరుగుతోంది. అయితే పలుచోట్ల సిబ్బందికి విచిత్ర పరిస్థితులు ఎదురవుతున్నాయి. నల్గొండ జిల్లా మేళ్లచెరువు మండలంలోని ఓ గ్రామంలో బైకు, కారు ఇంటి ముందే ఉన్న తమవి కాదని చెప్పారు. ఇంటి గురించి అడగ్గా 8 గదులున్నా మూడో, నాలుగో రాసుకోండని చెప్పారు. మరో ఇంటి వారైతే ల్యాప్?టాప్? ఉన్న, కంపెనీదని చెప్పారు. టీవీ ఉన్న అది పనిచేయట్లేదన్నారు. గ్యాస్?పొయ్యి ఉన్నా కట్టెల పొయ్యి అని రాయాలని కోరారు.

## రూ.2 లక్షల వరకు వ్యవసాయ రుణాలు మాఫీ..

- **56 లక్షల మంది రైతులకు లబ్ధి**

**టి మీడియా, జూన్ 5, ముంబై :**



మహారాష్ట్రలోని రైతులకు ఊరట కలిగేలా దేవేంద్ర ఫడ్నవీస్ ఆధ్వర్యంలోని ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రైతులకు రూ.2 లక్షల వరకు వ్యవసాయ రుణాలు మాఫీ చేయాలని మహారాష్ట్ర క్యాబినెట్ నిర్ణయించింది. 'పుణ్యశ్లోక్ అహిల్యాదేవి హోల్కర్ షేట్కారి కర్జ్‌ముక్తి యోజన' పథకం కింద ఈ మాఫీ జరగనుంది. ఈ నిర్ణయం వల్ల మహారాష్ట్రలోని 56 లక్షల మంది రైతులకు మేలు జరగనుంది. దీనివల్ల మొత్తం 65 లక్షల వరకు రుణాలు మాఫీ అవుతాయి.ఇందుకోసం ప్రభుత్వం రూ.36,585 కోట్లు కేటాయించనుంది. ఒకవేళ రైతులు ఇప్పటికే రుణాలు చెల్లించి ఉంటే వారికి ప్రత్యేక ప్రోత్సాహకాలు అందించాలని కూడా ప్రభుత్వం నిర్ణయించింది. వీరికి రూ.50 వేల వరకు సాయం అందనుంది. అసలు, వడ్డీ కలిపి రూ.2 లక్షల వరకు రైతుల వ్యవసాయ రుణాలు మాఫీ అవుతాయి. ఇందుకోసం భూయాజమాన్య డాక్యుమెంట్లు వంటివేమీ అక్కర్లేదు. రూ.2 లక్షలకు మించి రుణాలు ఉన్నవారికి కూడా ఈ పథకం వర్తిస్తుంది. అయితే, వారు అదనపు డబ్బు ముందుగానే బ్యాంకులకు చెల్లించాలి. అంటే రూ.2 లక్షలకంటే ఎంత ఎక్కువగా లోన్ తీసుకుంటే అందులో రూ.2 లక్షలు మినహాయించి మిగిలిన డబ్బు చెల్లించాలి.ఒక రైతు రూ.3 లక్షల రుణం తీసుకుంటే అతడు ముందుగా రూ.1 లక్ష రుణం బ్యాంకుకు చెల్లించాలి. అప్పుడు మిగతా రూ.2 లక్షల్ని ప్రభుత్వం చెల్లిస్తుంది. వచ్చే ఏడాది మార్చి 31 లోపు అదనపు రుణం చెల్లించిన వారికి మాత్రమే ప్రభుత్వ రుణమాఫీ వర్తిస్తుంది. ఏప్రిల్ 1, 2019 నుంచి మార్చి 31, 2025 వరకు రుణం తీసుకున్నవారికి మాత్రమే రుణమాఫీ వర్తిస్తుంది. 2025 మార్చి 30 నాటికి ఉన్న రుణాన్ని మాత్రమే పరిగణనలోకి తీసుకుంటారు. అలాగే, ఈ ఏడాది మార్చి 31 లోపు రుణం చెల్లించి ఉండకూడదు. మహారాష్ట్ర ప్రభుత్వ నిర్ణయంపై అక్కడి రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.తమిళనాడులో కూడా కొత్తగా అధికారం చేపట్టిన సీఎం విజయ్.. అక్కడి రైతులకు రూ.50 వేల వరకు రుణమాఫీ ప్రకటించారు. అధికారకంగా ఏ పదవిలోనైనా ఉన్నా, లేదా రాజకీయ పదవుల్లో ఉన్నా ఈ పథకం వర్తించదు. అలాగే, ప్రభుత్వ ఉద్యోగులకు, ఆదాయపు పన్ను చెల్లించేవారికి, నెలకు రూ.25,000కు పైగా వేతనం పొందుతున్న సహకార సంస్థల సిబ్బందికి కూడా రుణమాఫీ వర్తించదు.

# పవన్ కళ్యాణ్ క్షమాపణ చెప్పాలి

- **చాడ వెంకట్ రెడ్డి**

**టి మీడియా, జూన్ 5, వేములవాడ :**



తెలంగాణ రాష్ట్ర విభజన తీరును వక్రీకరిస్తూ మాట్లాడిన జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు క్షమాపణ చెప్పాలని సిపిఐ రాష్ట్ర నాయకులు చాడ వెంకటరెడ్డి అన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాస్థాయి సిపిఐ రాజకీయ శిక్షణ తరగతులు వేములవాడ పట్టణంలోని మహాలింగేశ్వర గార్డెన్ లో శుక్రవారం ప్రారంభించగా ఆయన హాజరై మాట్లాడారు. 12 సంవత్సరాల క్రితం ఏర్పడిన తెలంగాణ రాష్ట్ర విభజనను మరోసారి వక్రీకరించి మాట్లాడడం సరికాదని అన్నారు. నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల జాగిరే తెలంగాణ రాష్ట్రమని పవన్ కళ్యాణ్ తెలుసుకోవాలని ఎద్దేవా చేశారు.తెలంగాణ ప్రభుత్వ అప్పులుఆవేశానికి కేరాఫ్ గా నిలిచిన పవన్ కళ్యాణ్ ప్రొఫెసర్ నాగేశ్వరరావు లాంటి మేధావుల పై ఆంధ్రప్రదేశ్ లో కేసులు నమోదు చేయడమే ఇందుకు నిదర్శనమని అన్నారు. రెండు రాష్ట్రాల ప్రజల మధ్య చిచ్చు పెట్టాలని చూస్తున్నారని అన్నారు. ఎన్డీఏ కూటమి కూడా తెలంగాణలో అడుగుపెట్టేందుకు చూస్తుందని ఇందులో భాగంగానే పవన్ కళ్యాణ్ మాట్లాడిన మాటలు అర్థం చేసుకోవచ్చు అని కూడా అన్నారు. పవన్ కళ్యాణ్ తెలంగాణ ప్రజల పట్ల చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకొని బేశరత్తుగా క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. నరేంద్ర మోదీ పాలనలో సామాజిక న్యాయం పూర్తిగా కొరబడిందని మండిపడ్డారు.ఎన్నికలు వచ్చిన ప్రతి సందర్భంలో ఎట్లా గెలవాలనే దానిపైన దృష్టి ఉంది కానీ రాజ్యాంగంలోని ప్రజలకు కావాల్సిన కూడు, గూడు, నీడ, విద్య, వైద్యం విధానంలో ప్రభుత్వం పనిచేయడం లేదని విమర్శించారు. దేశంలోని సంపద నలుగురు దగ్గరే మూలుగుతోందని ఆరోపించారు. ఈ సమావేశంలో రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, జగిత్యాల, పెద్దపెల్లి జిల్లాల సిపిఐ జిల్లా కార్యదర్శిలు సుదర్శన్, శ్రీనివాస్, సదానందం, విశ్వనాథం, రాష్ట్ర నాయకులు తక్కెళ్ళపల్లి శ్రీనివాస్, శంకర్, నాయకులు వేణు, రాములు తదితరులు ఉన్నారు.

# గ్యాస్ సిలిండర్ పేలి ముగ్గురు మృతి

- **అమ్మమ్మ, మనవడు, మనవరాలు సజీవదహనం**

**టీ మీడియా, జూన్ 5,మిర్యాలగూడ :**



నల్గొండ జిల్లా మిర్యాలగూడలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. కలల్వాడలోని ఓ ఇంట్లో విద్యుదాఘాతం వల్ల మంటలు చెలరేగాయి. దీంతో అక్కడ ఉన్న వంట గ్యాస్ సిలిండర్ ఒక్కసారిగా పేలిపోయింది. ఈ ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు అక్కడికక్కడే సజీవ దహనమయ్యారు. స్థానికులు మంటలను ఆపేందుకు ప్రయత్నం చేసినా.. ఒక్కసారిగా మంటలు ఎగిసిపడడంతో.. ముగ్గురూ నిద్రలోనే తుదిశ్వాస విడిచారు.స్థానికులు తెలిపిన వివరాల ఆధారంగా కలల్వాడలోని ఓ రేకుల ఇంట్లో వనం చంద్రకళ నివాసం ఉంటున్నారు. చంద్రకళ భర్త సైదులు నెల రోజుల క్రితమే అనారోగ్యంతో మృతి చెందారు. వీరికి ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. పెద్ద కుమార్తె ధనమ్మ భర్త 10 సంవత్సరాల క్రితమే అనారోగ్యంతో మరణించారు. దీంతో ధనమ్మ తన కుమారుడు లక్ష్మణ్ (16), కుమార్తె ప్రణతి (14) తో కలిసి తల్లి వద్దనే ఉంటోంది. మూడు రోజుల క్రితమే ధనమ్మ ఇళ్లల్లో పనిచేసేందుకు పిల్లలను తల్లి వద్దనే ఉంచి పుణేకి వెళ్లింది. అయితే అంతలోనే గ్యాస్? సిలిండర్? పేలి ఇంట్లో నిద్రిస్తున్న ఆమె తల్లి, కుమారుడు, కుమార్తె మరణించారు. దీంతో ఆ ప్రాంతంలో విషాదఛాయలు అలముకున్నాయి.

**భారీ శబ్దంతో పేలిన సిలిండర్**

షార్ట్?సర్క్యూట్? కారణంగా చెలరేగిన మంటలను ఆర్పేందుకు ప్రయత్నిస్తుండగానే.. గ్యాస్ సిలిండర్ భారీ శబ్దంతో పేలిపోయినట్లు స్థానికులు తెలిపారు. గాఢనిద్రలో ఉండడం, మంటలు ఒక్కసారిగా ఎగిసిపడడంతో బయటకు రాలేక అక్కడికక్కడే సజీవ దహనమయ్యారని చెప్పారు. ప్రమాద తీవ్రతకు ఇల్లు పూర్తిగా ధ్వంసమైంది. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది, ఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేశారు. అనంతరం మృతదేహాలను బయటకు తీశారు. ప్రమాద స్థలాన్ని పోలీసులు పరిశీలించారు. మృతదేహాలను స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

## పిడుగుపాటుకు గురై ఏఆర్ కానిస్టేబుల్ మృతి

**టి మీడియా, జూన్ 5, నాగర్ కర్నూల్ :**



సీఎం బందోబస్తు విధులు ముగించుకొని తిరిగి వస్తుండగా పిడుగుపాటుకు గురై ఏఆర్ కానిస్టేబుల్ మృతి చెందిన ఘటన నాగర్ కర్నూల్ జిల్లాలో చోటు చేసుకుంది. వివరాలకు వెళ్తే.. నాగర్ కర్నూల్ జిల్లా ఉప్పునుంతల మండలం ఉల్పర గ్రామానికి చెందిన మద్దమల్ల రాజు 2014 బ్యాచ్ ఏ ఆర్ కానిస్టేబుల్ గా ఎంపికై నాగర్ కర్నూల్ ఆర్మడ్ రిజర్వ్‌లో విధులు నిర్వర్తిస్తున్నాడు.గత రెండు రోజులుగా సీఎం బందోబస్తు నిమిత్తం సోమశిలలో విధులు నిర్వర్తిస్తు శుక్రవారం సాయంత్రం సీఎం బందోబస్తు విధులు ముగించుకొని తిరిగి వస్తుండగా మామిళ్ళపల్లి గ్రామం సమీపంలో పిడుగుపాటుకు గురై అక్కడికక్కడే మరణించారు. సమాచారం అందుకున్న ఉప్పునుంతల పోలీసులు మృతదేహాన్ని అచ్చంపేట గవర్నమెంట్ హాస్పిటల్‌కు తరలించారు. ఈ సంఘటనపై జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్ జి పాటిల్ స్పందిస్తూ కానిస్టేబుల్ రాజు మృతి పట్ల వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలియజేశారు.

## లంచం తీసుకుంటూ పట్టుబడ్డ సర్వేయర్

**టి మీడియా, జూన్ 5, కరీంనగర్ :**



భూమి కొలతల కోసం లంచం తీసుకున్న మండల సర్వేయర్‌ను ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. విడతల వారిగా బాధితుడు నుంచి రూ. 25 వేలు తీసుకున్న మండల సర్వేయర్ ఎక్కలదేవి కుమార స్వామి తో పాటు, మరో ఇద్దరు ప్రైవేట్ సర్వేయర్లు తీగల రాజేశ్, వంగ విహిత్ రెడ్డిని పట్టుకున్నారు.కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం అమ్మన్‌గుర్తి గ్రామానికి చెందిన బాధితుడు తన భూమికి సంబంధించిన సర్వే చేయాలని సంప్రదించగా గత మే నెల నుంచి మూడు విడతలుగా మండల సర్వేయర్ లంచం తీసుకున్నాడు. ముగ్గురిపై కేసు నమోదు చేసి కరీంనగర్ ఏసీబీ కోర్టు ఎదుట హాజరు పరిచామని ఏసీబీ అధికారులు వివరించారు.

## పెళ్లి చేసుకుంటానని అత్యాచారం

- **డిప్యూటీ కలెక్టర్ అరెస్ట్**

**టి మీడియా, జూన్ 5, భోపాల్:**



పెళ్లి చేసుకుంటానని నమ్మించిన డిప్యూటీ కలెక్టర్ ఒక మహిళను లొంగదీసుకుని పలుమార్లు అత్యాచారానికి పాల్పడ్డాడు. ఆ తర్వాత ఆమెను పెళ్లి చేసుకునేందుకు నిరాకరించాడు. బాధిత మహిళ ఫిర్యాదు చేయడంతో ఆ డిప్యూటీ కలెక్టర్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. మధ్యప్రదేశ్‌లోని మొరేనా జిల్లాలో ఈ సంఘటన జరిగింది. డిప్యూటీ కలెక్టర్ అరవింద్ మహోర్‌పై 32 ఏళ్ల మహిళ పోలీసులకు ఫిర్యాదు చేసింది. 2025లో సబల్‌గఢ్ సబ్ డివిజనల్ మేజిస్ట్రేట్ (ఎస్డీఎం)గా ఆయన పని చేసిన సమయంలో ఫేస్‌బుక్‌లో తనకు పరిచయమైనట్లు తెలిపింది. పెళ్లి చేసుకుంటానని నమ్మించి తనను లోబర్చుకుని కొన్ని నెలల పాటు లైంగికంగా వాడుకున్నాడని ఆరోపించింది. తనను పెళ్లి చేసుకోమని కోరగా నిరాకరించడంతో పాటు రూ.5 కోట్లు, ఇతర డిమాండ్లు చేశాడని, బెదిరింపులకు పాల్పడినట్లు ఫిర్యాదులో పేర్కొంది.కాగా, బాధిత మహిళ ఫిర్యాదుపై సివిల్ లైన్స్ పోలీసులు పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. డిప్యూటీ కలెక్టర్ అరవింద్ మహోర్‌ను జూన్ 4న అరెస్ట్ చేశారు. మొబైల్ ఫోన్ రికార్డులు, ఎలక్ట్రానిక్ పరికరాలు, వీడియోలు, ఇతర డిజిటల్ సాక్ష్యాలను పోలీసులు పరిశీలిస్తున్నారు. మరోవైపు డిప్యూటీ కలెక్టర్ అరవింద్ మహోర్‌ను అరెస్ట్ చేసిన కొన్ని గంటల్లోనే చంబల్ కమిషనర్ సురేష్ కుమార్ ఆయనను సస్పెండ్ చేశారు. అయితే అరవింద్ మహోర్ గతంలో ఒక విద్యార్థిని పట్ల అనుచితంగా ప్రవర్తించినట్లు ఆరోపణలు వచ్చాయి. దీంతో ఆయనపై చర్యలు చేపట్టాలని సీఎం మోహన్ యాదవ్ అధికారులను ఆదేశించారు. విద్యార్థినిపై దుష్ప్రవర్తన ఆరోపణలపై విచారణ ఇంకా కొనసాగుతున్నట్లు అధికారులు తెలిపారు.

## శిథిలావస్థకు చేరిన మున్సిపాలిటీ భవనం

**టీ మీడియా, జూన్ 5, పెబ్బేరు:**



వనపర్తి జిల్లా పెబ్బేరు పట్టణంలో ప్రజలకు నిత్యం సేవలు అందించే మున్సిపాలిటీ భవనం పెచ్చులూడుతుంది పైకప్పు పెచ్చులు వూడిపోయి సిమెంట్ కాంక్రీట్ స్టీల్ రాడ్ లు బయటకు కనిపిస్తున్నాయి ఆఫీసుకు ఇంటి పన్నులు నల్ల బిల్లులు జనన మరణ ధృవీకరణ పత్రాల పనిపై ఎంతోమంది ప్రజలు వస్తుంటారు అలాంటి కార్యాలయాన్ని తక్షణ మరమ్మతులు చేపట్టాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

# ఎఐ ఇకపై ఊహాజనిత సాంకేతికత కాదు

- **సీజేఐ జస్టిస్ సూర్యకాంత్**

**టి మీడియా, జూన్ 5, ఢిల్లీ బ్యూరో :**



ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అనేది ఇకపై ఊహాజనిత సాంకేతికత కాదు, అది ఇప్పుడు నిత్యజీవితంలో ఒక కార్యాచరణగా మారిందని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ అభిప్రాయపడ్డారు. ఆధునిక సమాజంలో అంతర్జాతీయ చట్టాల మనుగడకు ఇది ఒక అతిపెద్ద సవాల్?గా నిలుస్తుందని ఆయన చెప్పారు. ఈ దశాబ్దంలో తీసుకున్న నిర్ణయాలు రాబోయే తరాలకు సాంకేతికత, అధికారం, స్వేచ్ఛ, న్యాయం మధ్య సంబంధాన్ని తీర్చిదిద్దుతాయని తెలిపారు. అయితే, ఈ సాంకేతికత మంచిది కాదని, అలాగని చెడ్డది కూడా కాదని చెప్పారు. లండన్ విశ్వవిద్యాలయంలోని బిర్క్‌బెక్ కళాశాలలో "కృత్రిమ మేధ- అంతర్జాతీయ చట్టం" అనే అంశంపై జరిగిన కార్యక్రమంలో ఆయన ఈ మేరకు ప్రసంగించారు.

అన్ని రంగాల్లో ఏఐ వినియోగం

ఎఐ ఇప్పుడు ఒక కార్యాచరణ వాస్తవికతగా మారిందని జస్టిస్ సూర్యకాంత్? చెప్పారు. అది పరిపాలన, వాణిజ్యం, యుద్ధం, సమాచార ప్రసారం, ప్రజా పరిపాలన, న్యాయ, సార్వభౌమ అధికారాల వినియోగాన్ని కూడా పునర్నిర్మిస్తోందని అన్నారు. న్యాయ పరిపాలనను బలోపేతం చేయడానికి కృత్రిమ మేధ అపూర్వమైన అవకాశాలను అందిస్తోందని జస్టిస్ సూర్యకాంత్ అన్నారు. న్యాయ పరిశోధన, కేసుల నిర్వహణ, అనువాదం, విచారణల నమోదు, పత్రాల వర్గీకరణ, న్యాయపరమైన పూర్వనిర్ణయాలను గుర్తించడంలో సహాయపడటానికి న్యాయస్థానాలు ఏఐ ఆధారిత సాధనాలను ఎక్కువగా ఉపయోగించుకుంటున్నాయని అన్నారు. అంతిమంగా, కృత్రిమ మేధస్సు భవిష్యత్తు కేవలం ఆవిష్కరణల ద్వారానే కాకుండా మానవాళి సమష్టిగా ఎంచుకునే చట్టపరమైన, నైతిక ఎంపికల ద్వారా కూడా రూపుదిద్దుకుంటుందన్నారు. అయితే, అంతర్జాతీయ సమాజం ముందున్న సవాలు కేవలం సాంకేతిక సామర్థ్యాన్ని నియంత్రించడం మాత్రమే కాదన్నారు. అల్గారిథమిక్ వ్యవస్థల ద్వారా నిర్ణయాలు ఎక్కువగా తీసుకుంటున్న సమయాల్లో చట్టపరమైన బాధ్యతను పరిరక్షించేలాచూడాలనిసూచించారు. బాధ్యతాయుతంగా, సరైన మానవ పర్యవేక్షణలో అమలు చేస్తే ఇలాంటి సాంకేతికతలు జాప్యాన్ని తగ్గించడానికి, సామర్థ్యాన్ని మెరుగుపరిచేందుకు, చట్టపరమైన సమాచార లభ్యతను విస్తరణకు సాయం చేస్తాయి. ముఖ్యంగా న్యాయమూర్తులు తీర్పు ప్రక్రియలోని మరింత సూక్ష్మమైన, మానవ సంబంధమైన అంశాలపై దృష్టి పెట్టడానికి అవకాశం ఉంటుంది. అందువల్ల, ఏఐని కేవలం చట్టపరమైన సంక్లిష్టతకు మూలంగా మాత్రమే కాకుండా, సకాలంలో అందుబాటులో సమర్థమంతమైన న్యాయం అందించాలన్న రాజ్యాంగ వాగ్దానాన్ని ముందుకు తీసుకెళ్లే శక్తిమంతమైన సాధనంగా కూడా చూడాలి." అని జస్టిస్ సూర్యకాంత్? అన్నారు.

## కేబినెట్‌లో చోటుకు డిమాండ్..

- **రెండు జిల్లాల్లో 48 గంటలు బంద్**

**టి మీడియా, జూన్ 5, గువాహతి:**




అస్సాంలోని మోరాన్, మోటోక్ సామాజిక సంఘాలు 48 గంటల బంద్‌కు పిలుపునిచ్చాయి. ఇటీవల విస్తరించిన మంత్రివర్గంలో తమ వర్గాలకు ప్రాతినిధ్యం కల్పించాలని, అలాగే ఈ రెండు ఆదిమవాసుల వర్గాలకు షెడ్యూల్డ్ ట్రైబ్ (ఎస్టీ) హోదా కల్పించాలని డిమాండ్ చేశాయి. శుక్రవారం టిన్సుకియా, దిబ్రూగఢ్ జిల్లాల్లో ఆల్ మోరన్ స్టూడెంట్స్ యూనియన్, ఆల్ అస్సాం మోటోక్ యూత్ స్టూడెంట్స్ అసోసియేషన్, పలు అనుబంధ సంస్థల ఆధ్వర్యంలో 48 గంటల బంద్ ప్రారంభించారు. ప్రభుత్వం తమ డిమాండ్లను నెరవేర్చకపోతే నిరసనలు ఉధృతం చేస్తామని ఆ సంఘాల నేతలు హెచ్చరించారు.కాగా, నిరసనకారులు పలుచోట్ల ప్రదర్శనలు నిర్వహించారు. టిన్సుకియా జిల్లాలోని రూపాయ్ సైడింగ్-కాకోపతార్ టిని ఆలీ వద్ద ప్రధాన సమావేశం జరిగింది. నిరసనకారులు టైర్లను తగలబెట్టి, వాహనాల రాకపోకలను కొద్దిసేపు అడ్డుకున్నారు. దీంతో ఆ ప్రాంతంలో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. ఈ నేపథ్యంలో పోలీసులు భద్రతను కట్టుదిట్టం చేశారు.మరోవైపు ఈ రెండు జిల్లాల్లో బంద్ ప్రభావం స్పష్టంగా కనిపించింది. రవాణా, వాణిజ్య కార్యకలాపాలు, ప్రజల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. చాలా వ్యాపార సంస్థలు మూతపడ్డాయి. పలు ప్రాంతాల్లో విద్యాసంస్థలు, సాధారణ వాణిజ్య కార్యకలాపాలు కూడా ప్రభావితమయ్యాయి. శాంతిభద్రతలను కాపాడేందుకు రెండు జిల్లాల్లోని కీలక ప్రదేశాలలో భద్రతా సిబ్బందిని మోహరించారు.

## పోలీసులు ఏకకాలంలో దాడులు

- **ఉలిక్కిపడ్డ స్పా సెంటర్ల నిర్వాహకులు**

**టి మీడియా, జూన్ 5, హైదరాబాద్:**




నగరంలో మల్కాజిగిరి కమిషనరేట్ పరిధిలో పలు స్పా సెంటర్లపై పోలీస్ బృందాలు శుక్రవారం ఏకకాలంలో దాడులు నిర్వహించాయి. దాదాపు 500 మంది పోలీసులు.. బృందాలుగా ఏర్పడి 113 స్పా సెంటర్లపై ముకుమ్మడిగా తనిఖీలు నిర్వహించాయి. ఈ సందర్భంగా పలు స్పా సెంటర్లలో అక్రమాలతోపాటు అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నట్లు పోలీసులు నిర్ధారించారు. కస్టమర్లకు సంబంధించిన డేటా రిజిస్టర్‌ను సైతం స్పా సెంటర్ నిర్వాహకులు మెయింటెయిన్ చేయడం లేదని గుర్తించారు. అలాగే స్పా సెంటర్లకు రెంటుకు ఇస్తున్న ఓనర్లను కూడా ఈ సందర్భంగా పోలీసులు విచారించారు.స్పా సెంటర్ల నుంచి రెంట్ తీసుకోవడం తప్ప.. అందులో ఏం జరుగుతుందో కూడా ఓనర్లు పట్టించుకోవడం లేదని పోలీసుల విచారణలో బహిర్గతమైంది. కొన్ని స్పా సెంటర్లలో అక్రమాలు జరుగుతున్నాయని గుర్తించి కూడా.. ఇంటి ఓనర్లు ఎలాంటి సమాచారం ఇవ్వడం లేదని పోలీసులు గుర్తించారు. నగరంలోని స్పా సెంటర్ల భారీగా ఉన్నాయి. వీటిలో అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయంటూ అడపాదడపా పోలీసులకు ఫిర్యాదులు అందుతున్నాయి. దీంతో ఆయా ఫిర్యాదుల మేరకు పోలీసులు దాడులు చేస్తున్నారు.ఈ సందర్భంగా కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కానీ నగరంలో ఒకే సారి భారీగా స్పా సెంటర్లపై పోలీసులు ఏకకాలంలో దాడులు చేయడం ఇదే ప్రథమం అనే చర్చ నడుస్తుంది. అలాగే స్పా సెంటర్ల నిర్వహణ విషయంలో కఠిన నిబంధనలు అమలు చేయాలని.. పోలీస్ ఉన్నతాధికారులను ప్రజలు కోరుతున్నారు. స్పా ముసుగులో అసాంఘిక చర్యలకు పాల్పడేవారిపై కఠిన చర్యలు తీసుకోవడం ద్వారా.. వీటికి అడ్డుకట్ట వేయవచ్చని పోలీసులకు ప్రజలు విజ్ఞప్తి చేశారు.

## జైపూర్‌లో ఎబోలా కేసు..

- **ఐసోలేషన్‌లో ఉగాండా మహిళ**

**టి మీడియా, జూన్ 5, జైపూర్:**

ఎబోలా వైరస్ లక్షణాలు ఉన్న ఉగాండా మహిళ రాజస్థాన్ చేరుకున్నది. ఆ మహిళను జైపూర్ ఆస్పత్రికి తరలించారు. విమానాశ్రయంలో ఎమర్జెన్సీ చెకింగ్ నిర్వహిస్తున్న సమయంలో ఆమె ఎబోలా లక్షణాలతో బాధపడుతున్నట్లు తెలిసింది. దీంతో ఆరోగ్యశాఖ అధికారులు ఆమెను తక్షణమే నగరంలో ఆర్‌యూహెచ్‌ఎస్ ఆస్పత్రికి తీసుకెళ్లారు. షార్జా నుంచి ఆమె శుక్రవారం జైపూర్ చేరుకున్నది. కఠినమైన ఐసోలేషన్‌లో ఆమెకు చికిత్సను అందిస్తున్నారు. ఆ మహిళ నుంచి శ్యాంపిళ్లను సేకరించి.. తదుపరి విశ్లేషణ కోసం పుణె ల్యాబ్‌కు పంపారు.ప్రమాదకర ఎబోలా వైరస్‌తో పోలిన లక్షణాలు కనిపించడంతో ఆరోగ్య శాఖ అప్రమత్తమైంది. అయితే ఆమెలో ఎబోలా ఇంకా నిర్ధారణ కాలేదని రాజస్థాన్ వైద్య కళాశాల సూపరిండెంట్ అనిల్ గుప్తా తెలిపారు. రిపోర్టు అందిన తర్వాతే ఇన్‌ఫెక్షన్ నిర్ధారణ జరుగుతుందన్నారు. అయితే హైదరాబాద్‌లోని శంషాబాద్ విమానాశ్రయంలో గురువారం ఓ సుడాన్ వ్యక్తిని కూడా ఎబోలా అనుమానంతో గాంధీ ఆస్పత్రికి తరలించారు. అంతర్జాతీయ ప్రయాణికులు నిర్వహిస్తున్న థర్మల్ స్క్రీనింగ్‌లో ఆ వ్యక్తి జ్వరంతో బాధపడుతున్నట్లు తెలిసింది.కాంగో, ఉగాండా, దక్షిణ సుడాన్ దేశాలకు ప్రయాణాలను రద్దు చేసుకోవాలని ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన విషయం తెలిసిందే.

## తెలంగాణ అసెంబ్లీ, కౌన్సిల్‌ను సందర్శించిన హీరోషిమా ప్రతినిధుల బృందం

**టి మీడియా, జూన్ 5, హైదరాబాద్ బ్యూరో :**



జపాన్ దేశం హీరోషిమా రాష్ట్రానికి చెందిన ప్రతినిధుల బృందం తెలంగాణ శాసన మండలి, శాసన సభ ను సందర్శించారు. ఈ సందర్భంగా శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి , డిప్యూటీ ఛైర్మన్ బండ ప్రకాష్ వారికి స్వాగతం పలికారు. మండలి ఛైర్మన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం భారతదేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రమని వివరించారు.తెలంగాణ ప్రభుత్వ అప్పులుతెలంగాణ రాజధాని నగరంలో అన్ని దేశాలకు చెందిన ప్రజలు జీవిస్తున్నారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో శాసన మండలి విప్‌లు అద్దంకి దయాకర్ , వెంకట నర్సింగరావు , ఎమ్మెల్సీలు దాసోజు శ్రావణ్ , అంజి రెడ్డి , ఎమ్మెల్యేలు టి రామ్మోహన్ రెడ్డి , పాల్వాయి హరీష్ , శాసన మండలి సెక్రెటరీ డా. నర్సింహాచార్యులు , శాసన సభ సెక్రెటరీ ఆర్. తిరుపతి తదితరులు

# ప్రభుత్వ భూముల కబ్జా కేసు

- **మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అరెస్ట్**

**టి మీడియా, జూన్ 5, హైదరాబాద్ బ్యూరో :**
హైదరాబాద్ నగర శివారు ప్రాంతం గండిపేటలో రూ.వేల కోట్ల విలువచేసే ప్రభుత్వ భూములను కాజేసేందుకు నకిలీ జీవోలను సృష్టించిన కేసులో వైసీపీ మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అరెస్టు అయ్యారు. గత కొన్ని రోజులుగా పరారీలో ఉన్న ఆయనను తమిళనాడు రాష్ట్రంలోని కాంచీపురంలో సైబరాబాద్? పోలీసులు అరెస్టు చేశారు.

**9.28 ఎకరాల ప్రభుత్వ భూమి కాజేసేందుకు కుట్ర**
హైదరాబాద్ నగర శివారు గండిపేటలోని తొమ్మిది ఎకరాల 28 గుంటల ప్రభుత్వ భూమిని కొట్టేసేందుకు బ్రహ్మనాయుడు తెరవెనుక మంత్రాంగం నడిపించినట్లుగా సైబరాబాద్ పోలీసుల దర్యాప్తులో వెలుగులోకి వచ్చింది. రంగారెడ్డి జిల్లాలోని గండిపేట గ్రామం సర్వే నెం.18లో ప్రభుత్వ భూమికి సంబంధించినటువంటి నకిలీ జీవోల తయారీ, ఆ ప్రతులను సోషల్ మీడియాలో ప్రచారం చేయడం వెనుక ఆయన పాత్ర ఉన్నట్లుగా నిర్ధారించుకున్నారు. వీటికి తోడు బ్రహ్మనాయుడు అకౌంట్ నుంచి రూ.1.25 కోట్ల నగదు బదిలీ అవడం దీనికి మరింత బలాన్ని చేకూర్చింది. ఇందుకు సంబంధించి పోలీసులు ముఖ్యమైన సమాచారాన్ని సేకరించారు.

**కాంచీపురంలో బ్రహ్మనాయుడు అరెస్టు**
సర్కారు భూమిని కాజేసేందుకు కుట్ర పన్నిన కేసులో బ్రహ్మనాయుడు సహా మొత్తం 9 మందిపై కేసులు నమోదయ్యాయి. ఇటీవల



సైబరాబాద్ పోలీసులు ఆంధ్రప్రదేశ్?లోని నరసరావుపేటలో బ్రహ్మనాయుడు నివాసంలో సోదాలకు వెళ్లగా అక్కడా ఆయన అందుబాటులో లేరు. ఇతర నిందితులైన బొల్లా రమేశ్, కొవ్వూరు సునీల్, మరో ఇద్దరు కూడా పరారీలో ఉన్నట్లుగా సమాచారం. తొలుత హైదరాబాద్, అనంతరం కేరళ, తమిళనాడు, కర్ణాటకాల్లోని పలు ప్రాంతాలకు నిందితులు వెళ్లినట్లుగా పోలీసులు ప్రాథమికంగా గుర్తించారు. ఎట్టకేలకు శుక్రవారం కాంచీపురంలో బ్రహ్మనాయుడును అరెస్టు చేశారు.

**కీలకంగా వ్యవహరించిన బ్రహ్మనాయుడు**
గండిపేటలో రూ.1500 కోట్ల విలువ చేసే ప్రభుత్వ భూమి కబ్జా వ్యవహారంలో బ్రహ్మనాయుడు కీలకంగా వ్యవహరించారు. బ్రహ్మనాయుడిపై ఆధారాలు లభ్యమైనట్టు శేరిలింగంపల్లి డీసీపీ శ్రీనివాస్ కొద్దిరోజుల క్రితం తెలిపారు. నకిలీ జీవో కోసం రాధాకృష్ణకు బొల్లా బ్రహ్మనాయుడు రూ.4 కోట్లు ఇచ్చినట్టు గుర్తించామని ఆయన వెల్లడించారు. క్యాష్? రూపంలో లావాదేవీ జరిగినందున ఎక్కడికి వెళ్లాయో ట్రాక్ చేస్తున్నామని పేర్కొన్నారు. భూమి క్రమబద్ధీకరించాలని కలెక్టర్, సీసీఎల్ఏకు ఫైల్స్ వెళ్లినట్టు సృష్టించారని తెలిపారు. రాధాకృష్ణ చెప్పిన విషయాలు, నిమ్మల కుటుంబం చెప్పిన విషయాలు సరిపోలాయని, రాధాకృష్ణ 9 కేసుల్లో నిందితుడిగా ఉన్నాడని, అతని వద్ద కందుకూరు, అంబర్‌పేటలో ల్యాండ్ డాక్యుమెంట్లు లభించాయని చెప్పారు. వివిధ నకిలీ సంస్థలను సృష్టించి స్టాంపులు తయారు చేశారని శ్రీనివాస్ వెల్లడించారు.

**లాయర్‌తో పాటు మరో ఇద్దరి సహకారం**
భూమి క్రమబద్ధీకరించాలని జిల్లా కలెక్టర్, సీసీఎల్ఏకు దస్త్రాలు వెళ్లినట్లుగా సృష్టించారని డీసీపీ శ్రీనివాస్ వివరించారు. ఐఏఎస్ అధికారుల సంతకాలు ఫోర్జరీ చేసి ఆర్డర్లు సృష్టించారని వివరించారు. మొదటి నుంచి జరిగిన ప్రక్రియకు సంబంధించిన ఆర్డర్లను సీజ్ చేశామని వివరించారు. ఫేక్ ఆర్డర్లు తయారీలో రాధాకృష్ణ లాయర్‌తో పాటు మరో ఇద్దరు వ్యక్తులు సహకరించినట్లు తేలిందని, రాధాకృష్ణ చెప్పిన విషయాలు, నిమ్మల కుటుంబం చెప్పిన విషయాలు సరిపోలాయని వివరించారు.

## ఆర్యవైశ్యులకున్యాయం చేస్తా

- **రాజకీయ కమిటీ వైస్ చైర్మన్ బచ్చురామ్**

**టీ మీడియా, జూన్ 5, వనపర్తి బ్యూరో :**
తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ వనపర్తి వనపర్తి ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కి బచ్చు రామ్ కి ఆర్యవైశ్య రాష్ట్ర రాజకీయ కమిటీ వైస్ చైర్మన్ పత్రము ఇవ్వడం జరిగింది. బాధ్యత తీసుకొని పరిపూర్ణంగా పేద ఆర్యవైశు ్యలకు, విద్యార్థులకు న్యాయం చేయాలని అమరవాది లక్ష్మీనారాయణ తెలపడం జరిగింది. బచ్చు రాము మాట్లాడుతూ నా మీద నమ్మకంతో వనపర్తి పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షునికి రాజకీయ కమిటీ వైస్ చైర్మన్ ఇవ్వడం చాలా సంతోషకరం మరి ఆర్యవైశ్యులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురే వచ్చిన తక్షణం ముందుంటానని ఎవరికి ఏ ఆపదలు వచ్చినా ఖచ్చితంగా వారికి సహకరిస్తానని తెలపడం జరిగింది. ఈరోజు నుంచి ఆర్యవైశ్య మహాసభకు కట్టుబడి ఉంటారని మరి అదేవిధంగా ప్రతి ఒక్కరికి పేద ఆర్యవైశ్యులకు ప్రతి ఒక్కరికి సహకరించి సహకారం చేసి న్యాయం చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమానికి వనపర్తి రమేష్ చంద్ర ఆర్సి జ్యువెలర్స్ రాష్ట్ర మహాసభ ఉపాధ్యక్షులు లెగిసెట్టి అశోక్ పాల్గొనడం జరిగింది. ప్రపంచ పర్యావరణ దినోత్సవం



టీ మీడియా, జూన్ 5 పెబ్బేరు: వనపర్తి జిల్లా పెబ్బేరు మండలంలోని కంచిరావుపల్లి గ్రామంలో పర్యావరణ దినోత్సవ సందర్భంగా భారత ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు 202బూతులో చెట్లు నాటడం జరిగింది ఈ కార్యక్రమం బిజెపి జిల్లా నాయకులు వెంకట్రాం రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్ జిల్లా ఉపాధ్యక్షుడు రాఘవేంద్ర గౌడ్ బిజెపి మండల అధ్యక్షుడు నాగరాజు పాల్గొన్నారు . కార్యక్రమంలో బిజెపి మండల నాయకులు గోవిందు తిరుపతయ్య భాస్కర్ నాయక్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రపంచ పర్యావరణ దినోత్సవం

**టీ మీడియా, జూన్ 5 పెబ్బేరు:**
వనపర్తి జిల్లా పెబ్బేరు మండలంలోని కంచిరావుపల్లి గ్రామంలో పర్యావరణ దినోత్సవ సందర్భంగా భారత ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు 202బూతులో చెట్లు నాటడం జరిగింది ఈ కార్యక్రమం బిజెపి జిల్లా నాయకులు వెంకట్రాం రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్ జిల్లా ఉపాధ్యక్షుడు రాఘవేంద్ర గౌడ్ బిజెపి మండల అధ్యక్షుడు నాగరాజు పాల్గొన్నారు . కార్యక్రమంలో బిజెపి మండల నాయకులు గోవిందు తిరుపతయ్య భాస్కర్ నాయక్ కార్యకర్తలు పాల్గొన్నారు.



## బాలసుబ్రమణ్యం జయంతి వేడుకలు

**టీ మీడియా, జూన్ 5, వనపర్తి బ్యూరో :**
వనపర్తి పట్టణంలోని సిఐటియు కార్యాలయంలో గురువారం వనపర్తి కళాకారుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో గాన గంధర్వులు పద్మశ్రీ , పద్మభూషణ్ స్వర్గీయ ఎస్పీ బాలసుబ్రమణ్యం 80వ జన్మదినం సందర్భంగా వనపర్తి గాయకులు, సంగీత అభిమానులు వివిధ నాయకులు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. రానున్న రోజుల్లో ఇలాంటి కార్యక్రమాలను ప్రజల సహకారంతో మరింత ముందుకు తీసుకెళ్తామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్, గాయకులు రవిశంకర్ , రిటైర్డ్ టీచర్, గాయకులు సత్తార్ , సీనియర్ జర్నలిస్టు మల్యాల బాలస్వామి , ఉపాధ్యాయులు గిరిరాజా చారి , సామాజికవేత్త గంధం నాగరాజు అదేవిధంగా కార్యక్రమం నిర్వాహకులు జర్నలిస్టు డి రవిప్రసాద్ , సీనియర్ గాయకులు, ప్రజా నాట్యమండలి నాయకులు నందిమల్ల రాములు, హెల్త్ అసిస్టెంట్ గంధం రాజు, ఉపాధ్యాయులు గాయకులు ఎస్ రవి ప్రసాద్ గౌడ్ , జూనియర్ గాయకులు నందిమల్ల సాంబయ్య , గంధం రవి , మల్లిపెద్ది సంజీవ్ , డి సుధాకర్ , బి మోహన్ బాబు , డిపార్ట్మెంట్ మోహన్ , బీఎస్పీ నాయకులు సూర్య , డి గట్టయ్య ఈ కార్యక్రమంలో పాల్గొని బాలసుబ్రమణ్యం జయంతి సందర్భంగా వారికి ఘన నివాళులు అర్పించారు.

## పాలమూరు సాక్షిగా రేవంత్ అబద్ధాలు

- **మాజీ వ్యవసాయ శాఖ మంత్రి**

**టీ మీడియా, జూన్ 6, వనపర్తి బ్యూరో :**
పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో కేసీఆర్ హయాంలో రూ.35,200 కోట్ల పనులు చేసింది నిజం కాదా ?పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతలకు వ్యతిరేకంగా వందల కేసులు వేసింది కాంగ్రెస్ పార్టీ కాదా ?రూ.27 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేశారు అని రేవంత్ స్వయంగా ఒప్పుకున్నాడు.రూ.52,121 కోట్లు సాగు నీటి ప్రాజెక్టుల కోసం చేసిన అప్పులకు వడ్డీ, అసలు కింద చెల్లించామని చెబుతున్న రేవంత్ రెడ్డి దమ్ముంటే దానికి సంబంధించిన వివరాలు విడుదల చేయాలి.ఒక టీఎంసీకి వరి వేస్తే ఆరు వేల ఎకరాలు, ఒక టీఎంసీకి వేరుశనగ, మిర్చి, ఉద్యానపంటలు, మొక్కజొన్న పంటలు వేస్తే పదివేల ఎకరాలు, డ్రిప్, స్ప్రింక్లర్ ఉపయోగించి పంటలు పండిస్తే 15 వేల ఎకరాలుగా లెక్క కడతారు. పాలమూరు పర్యటనలో మీడియా ప్రశ్నకు టీఎంసీ అంటే గతంలో పదివేల ఎకరాలుగా, ఇప్పుడు 15 వేల ఎకరాలుగా లెక్కకడుతున్నారు అని చెప్పడం మరో పచ్చి అబద్ధం ఇదే మాట కేంద్ర జలసంఘం సమావేశాల్లో చెబితే పరువు పోవడమే కాకుండా, టీఎంసీకి 15 వేల ఎకరాలు లెక్కగట్టి కేటాయిస్తే తెలంగాణ శాశ్వతంగా నీటి హక్కులు కోల్పోతుంది..30 నెలల్లో పాలమూరు ప్రాజెక్టుల్లో తట్ట మట్టి ఎత్తకుండా తీరిగ్గా పరిశీలనకు వచ్చిన రేవంత్ రెడ్డి పాత అబద్దాలనే వల్లె వేశాడు.30 నెలల్లో రేవంత్ రెడ్డి ఏం పనులు చేశాడని బీఆర్ఎస్ అడ్డుకున్నది .. వీలయినంత వేగంగా పనులు పూర్తి చేసి రైతాంగానికి నీళ్లు ఇవ్వాలనే బీఆర్ఎస్ డిమాండ్ చేస్తున్నది.ఇన్ని మాటలు మాట్లాడిన రేవంత్ రెడ్డి కేంద్రం వెనక్కి పంపిన పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం డీపీఆర్ గురించి ఎందుకు మాట్లాడలేదు ?సిఎం స్థాయిని మరచి రేవంత్ రెడ్డి పాలమూరు పర్యటనలో అబద్దాలు, అనుచిత వ్యాఖ్యలు చేశారు.రెండు రోజుల పర్యటన ఎందుకు ? హైదరాబాద్ లోనే ఇదే స్క్రిప్టు చదివితే ప్రజలకు కొంచెం భారమైనా తగ్గేది పాలమూరు పర్యటన సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి గత ప్రభుత్వంలో ప్రాజెక్టుల్లో జరిగిన పనులపై చేసిన ఆరోపణలను మాజీ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డిఖండించారు.



## పచ్చని చెట్లను పెంచి పర్యావరణాన్ని పరిరక్షిద్దాం

- **చైర్ పర్సన్ గోడిసెల సంధ్యారాణి**

**టీ మీడియా, జూన్ 05, రామకృష్ణాపూర్;**
ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా శుక్రవారం క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ గోడిసెల సంధ్యారాణి పాల్గొని మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ పచ్చని చెట్లు-ప్రగతికి మెట్లు అనే నినాదంతో ప్రతి ఒక్కరూ తమ ఇళ్ల పరిసరాల్లో,కార్యాలయాల్లో ఖాళీ ప్రదేశాల్లో మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్‌పర్సన్ మిట్టపల్లి సరిత,కౌన్సిలర్లు, పుర కమిషనర్ మారుతి ప్రసాద్,సిబ్బంది, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.






## పురస్కారాన్ని అందుకున్న ఏరియా హాస్పిటల్

**టీ మీడియా, జూన్ 5, రామకృష్ణాపూర్:**ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో శుక్రవారం రామకృష్ణాపూర్ సింగరేణి ఏరియా హాస్పిటల్ ప్రభుత్వ రంగ ఆసుపత్రుల విభాగంలో హెల్త్ కేర్ , క్లీన్లినెస్, ఎకో ఫ్రెండ్లీ విభాగాలలో చక్కటి పనితీరుతో ప్రథమ స్థానం సాధించి రాష్ట్ర స్థాయి పురస్కారాన్ని ఆర్కెపి సింగరేణి ఏరియా హాస్పిటల్ డివైసిఎంఓ అడ్మిన్ ఎం.మధుకుమార్ మంత్రి కొండా సురేఖ చేతుల మీదుగా అందుకోవడం జరిగింది.

## పత్రాలను పరిశీలించకుండానే బ్యాంక్ ఖాతాలు

**అడ్డదారులు తొక్కతున్న బ్యాంకు అధికారులు**
**టి మీడియా, జూన్ 5, హైదరాబాద్ బ్యూరో:**
హైదరాబాద్? నగరంలో అనుమానాస్పద లావాదేవీలను గుర్తించే వ్యవస్థ పనిచేయక నెలలు దాటినా చర్యలు ఎందుకు తీసుకోలేకపోయారు? బ్యాంకు మేనేజర్?ను పోలీసు అధికారి అడిగిన ప్రశ్నకు 'మాకు అంత తీరికలేదు సార్?' అంటూ బదులిచ్చారు. మీ సర్వర్? చాలా బలహీనంగా ఉంది. హ్యాకర్లు తేలికగా లోపలకు చొచ్చుకెళ్లి డేటా చోరీ చేసే అవకాశం ఉన్నా మీరు సాఫ్ట్?వేర్? అప్?డేట్? చేయకపోవటానికి కారణం? ఏంటని ప్రశించగా అధికారి నుంచి మౌనమే సమాధానం. ఇటీవల నగరంలో పలు బ్యాంకుల్లో పోలీసులు తనిఖీల చేసిన సమయంలో గమనించిన విషయాలివి. బ్యాంకు లోపాలను సరిదిద్దడానికి తగిన సూచనలు జారీ చేసినప్పటికీ ఇంకా నిర్లక్ష్యం కొనసాగుతూనే ఉంది.

**ఇటీవల జరిగిన ఘటనలు :**
విశ్రాంత ఉద్యోగిని డిజిటల్? అరెస్ట్? పేరిట బెదిరించి రూ.కోటిన్నరకుపైగా కొట్టేశారు. మ్యూల్? ఖాతాల్లోని డబ్బు మళ్లుతున్నట్టు బ్యాంకు మేనేజర్? గుర్తించినా కూడా చూసీచూడనట్టు వదిలేశారు. బాధితుడి ఫిర్యాదుతో దర్యాప్తు చేపట్టిన పోలీసులు బ్యాంకు ఉద్యోగి నిర్లక్ష్యమే అని గుర్తించారు. తీరా అడిగితే పని ఒత్తిడి అంటూ సదరు మేనేజర్? బదులివ్వటం ఆశ్చర్యానికి గురిచేసింది.
ఓ గృహిణి రూ.20 లక్షలు ఫిక్స్?డ్? డిపాజిట్? ఉపసంహరించుకునేందుకు వచ్చినప్పుడు గడువు ముగియకముందే నగదు వెనక్కి ఇచ్చారు. అమెరికాలో ఉన్న కుమారుడు ప్రమాదంలో ఉన్నాడని అగంతకుడి ఫోన్?కాల్?తో ఆమె డబ్బంతా అతడు సూచించిన అకౌంట్లోకి జమ చేసినట్టు గుర్తించారు. సైబర్?




నేరస్థులకు మ్యూల్?ఖాతాలు అస్త్రంగా మారాయి. అనుమానాస్పద లావాదేవీలపై అలర్ట్? వచ్చినా స్పందించట్లేదని పోలీసు అధికారి పేర్కొన్నారు.
సైబర్?క్రైమ్? పోలీసులు ఆక్టోపస్? 2.0లో భాగంగా దేశవ్యాప్తంగా 32 మంది బ్యాంకు అధికారులను అరెస్ట్? చేశారు. తాజాగా నమోదైన కేసుల్లో ఏపీ, తెలంగాణల్లో మరో 40 మంది బ్యాంకు ఉద్యోగులు మ్యూల్?ఖాతాలకు సహకరించినట్టు అంచనాకు వచ్చారు.
అసలు ఏం జరుగుతుందంటే? : కొత్తగా ఎన్ని కరెంట్?, సేవింగ్స్? ఖాతాలు చేశారనే దానిపై పలు బ్యాంకులు సిబ్బందికి లక్ష్యం విధిస్తున్నాయి. దీంతో దరఖాస్తుదారుల పత్రాలను క్షేత్రస్థాయిలో పరిశీలించకుండానే కొత్త ఖాతాలు ప్రారంభిస్తున్నారు. దీన్ని అవకాశంగా చేసుకున్నబ్యాంకు అధికారులకు దళారులు కమీషన్? ఆశ చూపుతున్నారు. అడ్డాకూలీలను డైరెక్టర్లుగా తెలుపుతూ షెల్? కంపెనీల కరెంట్? ఖాతాలు తెరిపిస్తున్నారు. తక్కువ సమయంలో డబ్బు సంపాదించేందుకు కొందరు బ్యాంకు అధికారులు అడ్డదారులు తొక్కుతున్నట్టు గుర్తించారు. ఇటీవల అరెస్టయిన బ్యాంకు సిబ్బందిలో 10 మంది 30 బ్యాంకులతో సంబంధాలు పెంచుకొని గొలుసుకట్టు తరహాలో పరస్పరం సహకరించుకుంటున్నట్టు నిర్ధారించారు. అలర్ట్? చేసే వ్యవస్థలున్నా కూడా వారు అమలు చేయడం లేదని పోలీసులు గుర్తించారు. విశ్రాంత ఉద్యోగులు వ్యక్తిగత రుణాలు, ఫిక్స్?డ్? డిపాజిట్ల ఉపసంహరణ, నగలు, స్థిరాస్తి తాకట్టు పెట్టే సందర్భాల్లో బ్యాంకు అధికారులు సమయస్ఫూర్తి ప్రదర్శించినా ఇలాంటి ఇబ్బందులను అధిగమించవచ్చని ఇన్?స్పెక్టర్? తెలిపారు.

**నేరగాళ్లకు సహకరిస్తున్న బ్యాంకు సిబ్బంది**
పెట్టబడులు, ఆన్?లైన్? ట్రేడింగ్?, డిజిటల్? అరెస్టు పేరుతో బెదిరించి మోసాలకు పాల్పడుతున్న నేరగాళ్లకు కొందరు బ్యాంకు అధికారులు, ఇతర ఉద్యోగులే సహకారం అందించారు. అక్రమంగా బ్యాంకు అకౌంట్స్? తెరిచి సహకరించారు. ఇలాంటి నేరాల్లో నిందితులంతా వివిధ బ్యాంకులకు చెందిన 32 మంది సిబ్బంది, 15 మంది మ్యూల్? ఖాతాదారులు, ఐదుగురు మధ్యవర్తులు ఉన్నారు. మొత్తం 52 మందిని పోలీసులు అరెస్టు చేశారు.
పత్యేక కార్యాచరణ : పోలీసులు సైబర్? నేరాల విషయంలో 'జీరో టాలరెన్స్'? విధానాన్ని అమలు చేస్తున్నామని సజ్జనర్? తెలిపారు. కొన్ని బ్యాంకులు కేవైసీ నిబంధనల్ని మరిచి సరైన ధ్రువీకరణ పత్రాలు లేకుండానే ఖాతాలు తెరవడానికి అనుమతించడం వల్లే మ్యూల్? ఖాతాలు వస్తున్నాయన్నారు. ఇదంతా బ్యాంకు అధికారుల నిర్లక్ష్యం వల్ల సైబర్? మోసగాళ్లకు వరంగా మారుతోందని పోలీసులు చెబుతున్నారు. ఇలాంటి సంఘటనల్లో బాధ్యులైనవారిని ఉపేక్షించే ప్రసక్తే లేదన్నారు. సైబర్? ముఠాల్లోని కీలకమైన వ్యక్తులను పట్టుకోవడానికి ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నామని తెలిపారు. సైబర్? మోసాలకు గురైతే గోల్డెన్? అవర్?ను వృథా చేయకుండా వెంటనే 1930కి లేదా సైబర్?క్రైమ్? వెబ్?సైట్?లో ఫిర్యాదు చేయాలని సూచించారు.

## ఎంఎంటీఎస్‌ను ఉచితంగా నడపలేం

- **స్పష్టం చేసిన రైల్వేశాఖ**

**టి మీడియా, జూన్ 5, హైదరాబాద్ బ్యూరో :**
హైదరాబాద్? మహా నగర పరిధిలో ప్రయాణ సేవలందించే లోకల్? రైలు 'మల్టీ మోడల్ ట్రాన్స్?పోర్ట్? సిస్టమ్?'(ఎంఎంటీఎస్?)లో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించాలన్న రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనకు రైల్వే బోర్డు నిరాకరించింది. అంతేకాకుండా ఎంఎంటీఎస్? ఇప్పటికే తీవ్ర నష్టాల్లో కొనసాగుతోందని, ఈ పథకాన్ని అమలు చేయలేమని బోర్డు తన అభిప్రాయం వ్యక్తం చేసింది. ఒకవేళ ఉచిత ప్రయాణ పథకాన్ని నిర్వహించాలంటే భవిష్యత్తులో అయ్యే అదనపు ఖర్చులతో పాటు ఇదివరకు వస్తున్న ఆపరేషన్? నష్టాలను కూడా రాష్ట్ర ప్రభుత్వమే భరించవలసి ఉంటుందని షరతు పెట్టింది. కాగా జూన్? 2 నుంచి ఈ పథకాన్ని అమలు చేయాలని ప్రభుత్వం భావించింది.

**రైల్వే మంత్రితో సంప్రదించే యోచన**
అంతేకాకుండా రాష్ట్ర ప్రభుత్వం ఎంఎంటీఎస్? ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించిన వాటా బకాయిలను కూడా చెల్లించాలని రైల్వే బోర్డు స్పష్టం చేసింది. ఈ మేరకు ఉన్నతాధికారులకు రైల్వేబోర్డు నుంచి లేఖ రావడంతో వారు ముఖ్యమంత్రి రేవంత్?రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. కాగా, నగరంలో మెట్రో ప్రాజెక్టులు, హైస్పీడ్? రైలు ప్రాజెక్టులకు సంబంధించిన అంశాలపై సీఎం దిల్లీ వెళ్లే ఆలోచనలో ఉన్నారు. ఇదే సందర్భంలో ఎంఎంటీఎస్? వ్యవహారం గురించీ రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్?తో? చర్చించాలని భావిస్తున్నట్లు సమాచారం.



**గణనీయమైన ఆర్థిక భారం పడుతోంది**
రాష్ట్రంలో మహిళలకు మహాలక్ష్మి పథకం ద్వారా వారి ప్రయాణ ఖర్చులను ప్రభుత్వమే ఆర్?టీసీకి చెల్లిస్తోంది. ఈ తరహాలోనే ఎంఎంటీఎస్? ప్రయాణికుల వ్యయాన్ని కూడా ప్రభుత్వమే భరిస్తుందని, రాష్ట్ర అవతరణ దినోత్సవమైన జూన్? 2 నుంచి ఈ పథకాన్ని అమలు చేయాలని ప్రభుత్వం భావించింది. ఈ మేరకు రైల్వే బోర్డుకు ముసాయిదా ఎంవోయూ ద్వారా ప్రతిపాదనను వెల్లడించింది. దీన్ని పరిశీలించిన బోర్డు లిఖితపూర్వకంగా తన అభిప్రాయాన్ని తెలియజేసింది. ఎంఎంటీఎస్? రైళ్ల సేవల ద్వారా ఇప్పటికే అధిక ఆర్థిక భారం పడుతోందని వివరించింది.

**ఖర్చు ఘనం ఆదాయం శూన్యం** : ఎంఎంటీఎస్ ద్వారా చేకూరుతున్న ఆర్థిక నష్టాలను రైల్వే బోర్డు గణాంకాల ద్వారా ప్రభుత్వానికి వివరణ ఇచ్చింది. ఈ మేరకు గత సంవత్సర ఆదాయ వ్యయాలను వెల్లడించింది. 2024-25లో ఎంఎంటీఎస్?కు దాదాపు రూ.16.81 కోట్ల ఆదాయం వస్తే, నిర్వహణ కోసం ఏకంగా రూ.179 కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపింది. అంటే ఒక్క సంవత్సరంలోనే ఏకంగా సుమారు రూ.162 కోట్లకు పైగా నష్టం వచ్చిందని బోర్డు వివరించింది. అంటే దాదాపు పదింతలు ఆర్థిక భారం పడుతోందని తెలిపింది.

**హామీ లేనిదే అమలు చేయలేం** : ఎంఎంటీఎస్ ప్రాజెక్టుకు సంబంధించి రూ.490 కోట్లకు పైగా వాటా బకాయిలను రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సి ఉందని రైల్వే బోర్డు స్పష్టం చేసింది. ప్రతిపాదించిన పథకాన్ని అమలు చేయాలంటే భవిష్యత్తులో ప్రయాణ ఖర్చుల మాత్రమే కాకుండా ముందుగా పూర్తి బకాయిలు కూడా చెల్లించాలని సూచించింది. రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఏ రకమైన ఆర్థిక హామీలు లేకుండా ఉచిత ప్రయాణ సేవ పథకాన్ని నిర్వహించడం సాధ్యం కాదని రైల్వే బోర్డు స్పష్టం చేసింది.
అయితే, ఎంఎంటీఎస్? ప్రాజెక్ట్? నిర్వహణలో మూడింట రెండొంతులు రాష్ట్ర ప్రభుత్వం, మూడింట ఒక వంతు రైల్వే బోర్డుకు వాటా ఉంది. అయితే ఫేజ్ -2 ద్వారా చేపట్టిన నిర్మాణానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వ వాటా చెల్లింపుల్లో జాప్యం కారణంగా పలు విస్తరణ పనులు నిలిచిపోయాయి. ప్రస్తుతం ఎంఎంటీఎస్ ద్వారా హైదరాబాద్? మహా నగరం మొత్తంగా 44 స్టేషన్లు, 90 కిలోమీటర్ల పరిధిలో ప్రయాణ సేవలు అందిస్తోంది.

## 17 రాష్ట్రాలకు హై అలర్ట్

అంటే ఇక్కడ 7 నుండి 20 సెంటీమీటర్ల మేర అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. కేరళలోని మత్స్యకారులను ఎట్టిపరిస్థితుల్లోనూ సముద్రంలోకి వెళ్లవద్దని ప్రభుత్వం హెచ్చరించింది. సముద్రం విపరీతంగా అల్లకల్లోలంగా ఉందని, రాబోయే ఐదు రోజుల పాటు కేరళ అంతటా ఇవే పరిస్థితులు కొనసాగుతాయని వాతావరణ కేంద్రం స్పష్టం చేసింది. కేరళ తీరాన్ని తాకిన ఈ రుతుపవనాలు శరవేగంగా దేశంలోని ఇతర భాగాలకు విస్తరిస్తున్నాయి. దీని కారణంగానే దేశంలోని మిగిలిన రాష్ట్రాలలో వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. ఇప్పుడు అందరినీ వణికిస్తున్న అసలు విషయానికి వద్దాం. వాతావరణ శాఖ ఒకేసారి 17 రాష్ట్రాలకు ఎందుకు అలర్ట్ ఇచ్చింది? ఆ 17 రాష్ట్రాలు ఏవి? అక్కడ ఏం జరగబోతోంది? అనే వివరాలను చూద్దాం.. ×వీణ శాస్త్రవేత్తల ప్రకారం, కేరళలో రుతుపవనాలు ప్రవేశించడంతో పాటు, ఉత్తర, మధ్య భారతంలో ఒక బలమైన ఉపరితల ఆవర్తనం ఏర్పడ్డాయి. ఈ రెండు వాతావరణ పరిస్థితులు ఒకేసారి కలవడం వల్ల దేశవ్యాప్తంగా విపరీతమైన మార్పులు సంభవిస్తున్నాయి. వాతావరణ శాఖ అలర్ట్ జారీ చేసిన ఆ 17 రాష్ట్రాల జాబితాను ఒకసారి పరిశీలిస్తే.. కేరళ, కర్ణాటక, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, మహారాష్ట్ర, రాజస్థాన్, పంజాబ్, హర్యానా, ఢిల్లీ, ఉత్తర ప్రదేశ్, మధ్య ప్రదేశ్, బీహార్, జార్ఖండ్, పశ్చిమ బెంగాల్, ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాలు ఉన్నాయి. ఈ 17 రాష్ట్రాలలో రాబోయే 24 నుండి 48 గంటల పాటు తీవ్రమైన ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడతాయని, కొన్ని చోట్ల వడగండ్ల వాన కురిసే అవకాశం ఉందని ఐఎండి హెచ్చరించింది. ముఖ్యంగా మైదాన ప్రాంతాలలో గంటకు 50 నుండి 60 కిలోమీటర్ల వేగంతో, కొన్ని చోట్ల వినాశకరమైన ఈదురుగాలులు వీచే ప్రమాదం ఉందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఈ గాలుల తీవ్రత ఎంత ఎక్కువగా ఉంటుందంటే, బలహీనంగా ఉన్న ఇళ్లు, హోర్డింగులు, చెట్లు మరియు విద్యుత్ లైన్లు కుప్పకూలిపోయే ప్రమాదం ఉంది. ఇక మన తెలుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, తెలంగాణ విషయానికి వస్తే, ఇక్కడ కూడా వాతావరణలో విపరీతమైన మార్పులు రాబోతున్నాయి. గత కొన్ని వారాలుగా ఎండల తీవ్రతతో, ఉక్కపోతతో అల్లాడిపోయిన తెలుగు ప్రజలకు ఇది ఒక రకంగా గుడ్ న్యూస్ అయినప్పటికీ, అప్రమత్తంగా ఉండటం చాలా అవసరం. మొదటగా తెలంగాణ గురించి మాట్లాడుకుంటే, తెలంగాణలో గత కొన్ని రోజులుగా కొనసాగుతున్న వడగాల్పుల హెచ్చరికలను వాతావరణ శాఖ పూర్తిగా వెనక్కి తీసుకుంది. అంటే తెలంగాణ ప్రజలకు ఎండల నుండి విముక్తి లభించినట్లే! అయితే, దీనికి బదులుగా రాష్ట్రంలో ఉరుములు, మెరుపులతో కూడిన తుఫాను గాలుల హెచ్చరికను జారీ చేశారు. ముఖ్యంగా హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజ్‌గిరి, నిజామాబాద్, కరీంనగర్, వరంగల్, ఖమ్మం, నల్గొండ మరియు మహబూబ్‌నగర్ జిల్లాలలో రాబోయే రెండు రోజుల్లో తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది.

## ఉమ్మడి మహబూబ్‌నగర్ సస్యశ్యామలం

చేయాలన్న లక్ష్యంతో ముందుకు వెళుతున్నాం. క్షేత్రస్థాయిలో పరిస్థితులను అధ్యయనం చేసి ఇకనుంచి విడతల వారిగా ఒక ప్రణాళికా బద్ధంగా పనులను పూర్తి చేయాలన్న ఆలోచనతో ఉన్నాం. భూ సేకరణ పూర్తి కాకుండా ప్రాజెక్టులు ఎలా పూర్తవుతాయని ప్రశ్నించారు. జిల్లాలోని ప్రాజెక్టులను పూర్తి చేయడంలో ప్రధానంగా మరో 4 వేల ఎకరాల భూ సేకరణ జరగాల్సి ఉందని పేర్కొంటూ అవసరమైన నిధులను విడుదల చేస్తామన్నారు. రైతులు అడుగుతున్న ధరలో కొంత ఎక్కువైనప్పటికీ భూసేకరణ పనులను పూర్తి చేస్తామని చెప్పారు. పెండింగ్ పనులకు సంబంధించి క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితులను అంచనా వేసుకుని వాటిని పూర్తి చేయడానికి అవసరమైన కార్యాచరణ రూపొందిస్తాం. జిల్లాను అభివృద్ధి చేసుకుందాం. ఆలోచనా విధానంలో వేర్వేరు దృక్పథాలు ఉండొచ్చు. కానీ జిల్లా అభివృద్ధి విషయంలో అంతా ఒక్కటిగా ఉండాలి" అని కోరారు. నీటి హక్కులపై ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ, గోదావరి జలాల్లో 968 టీఎంసీల నికర జలాల కేటాయింపులు ఉన్నాయని, ఈ జలాల విషయంలో చుక్క నీటి విషయంలో కూడా రాజీ పడే ప్రసక్తే లేదని పునరుద్ఘాటించారు. తెలంగాణకు జరిగిన కేటాయింపులు కచ్చితంగా రావలసిందేనని, 968 నికర జలాల లెక్క తేలిన తర్వాత సముద్రంలో కలుస్తున్న మిగులు జలాలపై చర్చిస్తామని అన్నారు.పక్క రాష్ట్రాలతో పంచాయతీలు కోరుకోవడం లేదని, పంచాయతీ కావాలా, పరిష్కారం కావాలా అంటే నాకు పరిష్కారమే కావాలని చెబుతాను. గోదావరి, కృష్ణా జలాల్లో చుక్క నీరు వదులుకోం. చిల్లర పంచాయతీలు మాట్లాడం. వ్యూహాత్మకంగా ప్రతి చుక్క కాపాడుకునే ప్రయత్నం చేస్తాం" అని నొక్కి చెప్పారు. తుమ్మిడిహెట్టి వద్ద ప్రాణహిత -- చేవెళ్ల ప్రాజెక్టు చేపట్టడానికి మహారాష్ట్రతో సంప్రదింపుల ప్రయత్నాలు చేస్తున్నామని, ఈ విషయంపై చర్చించడానికి మహారాష్ట్ర ముఖ్యమంత్రి గారికి లేఖ రాశామని మరోసారి గుర్తుచేశారు.

